క్లుప్తంగా

శ్రీనివాసులు సేవలు అమోఘం


ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసులును సత్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం (కంబదూరు): ఎస్ఐ శ్రీనివాసులు సేవలు మరువలేనివని ఎక్సైజ్ సీఐ సునీల్‌కుమార్ అన్నారు.మంగళవారం స్థానిక స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు ఉద్యోగ విరమణ చేశారు. సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనివార్యమన్నారు. అనంతరం స్టేషన్ తరఫున సీఐ, సిబ్బంది దుశ్శాలువాలతో సత్కరించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన చేయాలి


రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీ నేతలు

రాయదుర్గంటౌన్: జనగణనలోనే కులగణన చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఏపీఎన్‌జీఓ భవనంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొ్ట్రేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొల్ల రామాంజనే యులు, బీసీ సంఘాల నేతలు మాట్లాడారు. ఈనెల 4న అనంతపురంలో జరగనున్న సదస్సుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ సంఘం నాయకులు సతీష్, నాయీబ్రాహ్మణ సంఘం నా య కులు ఆంజనే యులు, రామలింగ, వడ్డెర సంఘం నాయకులు కేశవ, బేడబుడగ జంగం నాయ కులు నాగయ్య, బుడబుక్కల సంఘం గంగాధర్, ఎమ్మార్పీఎస్ గోవిందు, వన్నూరు స్వా మి, మైనార్టీ నాయకులు ఫక్రుద్దీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు పాల్గొన్నారు.

మానవతావాది రహిమాన్


అబ్దుల్ రహిమాన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ: సొంత డబ్బు ఖర్చు చేసి పేద విద్యార్థులను చదివించిన గొప్ప మానవతావాది అబ్దుల్ రహిమాన్ అని డిగ్రీ కళాశాల సిబ్బంది అన్నారు. మంగళవారం స్థానిక దేవాంగ ఫంక్షన్ హాలులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాన్ టీచింగ్ ఉద్యోగి అబ్దుల్ రహిమాన్ ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణ, అధ్యాపకుల ఆధ్వర్యంలో రహిమాన్‌ను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు పరీక్షలు ఫీజులు, బస్సు పాస్ కోసం డబ్బులు ఇచ్చి అబ్దుల్ రహిమాన్ ఆదుకున్నారన్నారు.

గ్రామసభలకు స్పందన కరువు


లక్ష్మంపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

శెట్టూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో సామాజిక తనిఖీ గ్రామసభలు ప్రజలు లేకుండా కేవలం నాయకులు, సిబ్బందితో మాత్రమే నిర్వహించారు. మంగళవారం మండలంలో 16 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు పూర్తి చేశారు. గ్రామ సభలు ఉంటాయని ఉపాధి కూలీలు, గ్రామస్తులు, రైతులకు సమాచారం ఇవ్వలేదు. కనుకూరు, లక్ష్మంపల్లి, కైరేవు గ్రామసభల్లో కూలీలకు, రైతులకు బిల్లులు ఇవ్వలేదని అడ్డుకున్నారు. దీంతోదసరా పండుగ తర్వాత మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహిస్తామని ఏపీఓ నీరజ, ఎస్ఆర్పీ నీలకంఠ తెలిపారు. మండలంలోని 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఉపాధిహామీ, పంచాయతీరాజ్‌లో జరిగిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించారు. సర్పంచులు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్తకుప్పల్లో జాతీయనేతల చిత్రపటాలు


వ్యర్థాల మధ్య జాతీయ నేతల చిత్రపటాలు

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని చెత్తకుప్పలు, వ్యర్థాల నడుమ జాతీయ నేతల చిత్రపటాలు దర్శనమిచ్చినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, నెహ్రూ, జగ్జీవన్‌రామ్, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు గుర్తు తెలియని వ్యక్తులు పడేసి వెళ్లారు.

పశువులకు గాలికుంటు టీకా

కుందుర్పి: మూగజీవాలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా గాలికుంటు టీకా వేయించాలని పశువైద్యాధికారి ప్రసాద్ సూచించారు. మంగళ వారం మండల కేంద్రంలో వెటర్నరీ సిబ్బంది పశువులకు గాలికుంటు టీకా వేసినట్లు పశువైద్యాధికారి ప్రసాద్ తెలిపారు.

అద్వితీయం..ఆరు పదుల వైభవం

- 'దుర్గం' మున్సిపాలిటీ ఏర్పాటై 62 ఏళ్లు
- 1963లో అక్టోబర్ 1న తృతీయశ్రేణిగా ఏర్పాటు
- 2011లో ద్వితీయ శ్రేణిగా అప్‌గ్రేడ్

రాయదుర్గంటౌన్: దుర్గం పాలక వర్గం ప్రారంభమై నేటితో ఆరు దశాబ్దాలు దాటిపోతోంది. తృతీయ శ్రేణి మున్సిపాలిటీగా ఏర్పాటై.. ప్రస్తుతం ద్వితీయ శ్రేణిగా మారిపోయింది. పంచాయతీ స్థాయి నుంచి ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి పాత మున్సిపల్ కార్యాలయ భవనంలో కార్యకలాపాలు కొనసాగాయి. 2011 నుంచి ఇప్పటి వరకు పోలీస్‌స్టేషన్ సమీపంలోని కొత్త మున్సిపల్ భవనంలో కార్యలాపాలు జరుగుతున్నాయి. రాయదుర్గం పురపాలక సంఘం నేటితో 62 ఏళ్ల పూర్తి చేసుకుంది. పట్టణంలో 32 వార్డులున్నాయి. జనాభా 2020 లెక్కల ప్రకారం దాదాపు 73,180 వరకు ఉండగా, ప్రస్తుతం 2025 అనధికారిక సెన్సెస్ ప్రకారం 88 వేల మంది ఉంది. పంచాయతీగా ఉన్న రాయదుర్గం 1963 అక్టోబర్ 1న తృతీయ శ్రేణి మున్సిపాలిటీగా ఏర్పడింది. 38 ఏళ్ల తర్వాత 2001 మే 18న ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. 1967 నుంచి మున్సిపల్ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తూ వస్తున్నారు. నాటి నుంచి నేటి వరకు 22 మంది ప్రత్యేక అధికారులు, 9 మంది చైర్మన్లు పాలించారు. మున్సిపల్ చైర్మన్‌లుగా ఏడుగురు బీసీ వర్గానికే చెందిన వారు ఎంపికయ్యారు. ఇద్దరు ఓసీ వర్గానికి చెందిన వారు ఉన్నారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు.



రాయదుర్గం పురపాలక సంఘం

'దుర్గం' దాహార్తి తీర్చిన వైఎస్సార్..

రాయదుర్గం పరిధిలోని ప్రజలు ఫ్లోరైడ్ సమస్యతో సతమతమయ్యేవారు. పట్టణంలో సగం మందికి బోరుబావి నీరు, మిగతా వార్డుల్లో ఉప్పు నీరే ఆధారం. అయితే వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉండగా, దుర్గం ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు చేపట్టారు. ఆయన చలువతోనే ప్రజలకు నీటి సమస్య తీరింది. దాదాపు రూ.52 కోట్లు నిధులు విడుదల చేసి, కణేకల్లులో ఎస్ఎస్ ట్యాంకు ఏర్పాటు చేశారు. కణేకల్లులో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ట్యాంకు ద్వారా 2010 నుంచి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెచ్చెల్సీ శాశ్వత తాగునీటి అభివృద్ధి పథకం అమలవుతోంది.

రాయదుర్గం భౌగోళిక స్వరూపం ఇలా..	
మొత్తం జనాభా	88,000
మొత్తం ఓటర్లు	53,430
పురుష ఓటర్లు	25,739
మహిళా ఓటర్లు	27,674
మొత్తం వార్డులు	32
పుర పాలక సంఘం విస్తీర్ణం	49.73 చ.కి.మీలు.
మొత్తం నివాస గృహాలు	16,647

1967 నుంచి మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నికైన వారి వివరాలు:

పేరు	సంవత్సరం	రిజర్వేషన్
జే.రాధాకృష్ణ (ఇండిపెండెంట్)	1967-1972	ఓసీ
సోమా మల్లేశప్ప (ఇండిపెండెంట్)	1981-1986	బీసీ
కామ్మూర్తి నీలకంఠప్ప (టీడీపీ)	1987-1992	బీసీ
పూజారి జితేంద్రప్ప (టీడీపీ)	1995-2000	బీసీ
కామ్మూర్తి అరుణ (టీడీపీ)	2000-2005	బీసీ
గౌని ఉపేంద్రరెడ్డి (కాంగ్రెస్)	2005-2010	ఓసీ
మీసం రాజశేఖర్ (టీడీపీ)	2014-2017	బీసీ
ఎం.జ్యోతి (టీడీపీ)	2017-2019	బీసీ
పొరాళ్ల శిల్ప (వైఎస్ఆర్ సీపీ)	2021-2025	బీసీ

ఐరన్ ఓర్ టిప్పర్ల హల్‌చల్


రాయదుర్గంలోని బళ్లారి రోడ్డులో కిక్కిరిసిన ట్రాఫిక్‌లో దూసుకెళ్తున్న ఐరన్‌ఓర్ ట్రిప్పర్లు

- రేయింబవళ్లు పదుల సంఖ్యలో తిరుగుతున్న టిప్పర్లు
- వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు

రాయదుర్గంటౌన్: పట్టణంలో ఐరన్‌ఓర్ టిప్పర్లు హల్‌చల్ చేస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా పదుల సంఖ్యలో టిప్పర్లు దూసుకెళ్తుండడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. డి.హీరేహాళ్ మండలం సోమలాపురం వద్ద ఉన్న రైల్వే డంపింగ్ యార్డు నుంచి పదుల సంఖ్యలో టిప్పర్లలో ఐరన్ ఓర్ తీసుకుని రాయదుర్గంలోని బళ్లారి రోడ్డు, వినాయక సర్కిల్, పాత బస్టాండ్, లక్ష్మీబజార్ ప్రధాన రహదారి మీదుగా అనంతపురం వైపునకు తరలిస్తున్నారు. ఇప్పటికే ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. దీనికితోడు మలుపుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐరన్ ఓర్ తరలిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగింది. దసరా పండుగ వేళ ప్రధానంగా బళ్లారి రోడ్డు, వినాయక సర్కిల్ నుంచి లక్ష్మీబజార్ వరకు రద్దీగా అధికంగా ఉంటుంది. ఐరన్ ఓర్ తరలిస్తున్న లారీలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. అంతేకాక ఐరన్‌ఓర్ లోడ్‌కు ఏమాత్రం తార్పాలిన్‌గానీ, ప్లాస్టిక్ కవర్లుగానీ కప్పకుండా ఓపెన్‌గా తరలిస్తుండడంతో ప్రజలు కాలుష్యంబారిన పడుతున్నట్లు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయి చర్యలు చేపట్టి ఐరన్ ఓర్ లారీలను దారి మళ్లించాలని, లేదంటే పండుగ ముగిసే వరకు రాకపోకలను నియంత్రించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయండి


కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో వజ్రకరూరు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు కలిసి, స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీని మరింత పటిష్టపరిచేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలు, అన్యాయాలను ఎప్పటి కప్పుడు ధీటుగా ఎదుర్కోవాలన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. భవిష్యత్తు వైఎస్సార్‌సీపీదేనని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలన్నారు. ఇందులో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ స్టేట్ సహాయ కార్యదర్శి ఏసీ ఎర్రిస్వామి,చాబాల సర్పంచు మల్లెల జగదీష్, పార్టీనాయకులు ప్యాపిలి వీరాంజి, కొత్తకోట భీమా, ఆమిద్యాల మల్లప్ప పాల్గొన్నారు.

వంట గ్యాస్ అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

బొమ్మనహాళ్: వంట గ్యాస్ అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు అన్నారు. ఇటీవల అ'ధనం' చెల్లిస్తేనే .. సిలిండర్ శీర్షికన 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. జిల్లా అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. మంగళవారం ఉద్దేహాళ్ గ్రామంలో కేబీఎస్ భారత్ గ్యాస్ ఏజెన్సీని జిల్లా పౌర సరఫరాల అధికారి టి. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా, వినియోగదారులకు ఎంత ధరకు విక్రయిస్తున్నారన్న దానిపై విచారణ చేశారు. స్థానిక భారత్ గ్యాస్ బ్రాంచ్‌లో రికార్డులు పరిశీలించారు. గ్యాస్ వినియోగదారులు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి దృష్టికి సమస్యలు తెచ్చారు. అదనంగా రూ.30 నుంచి రూ.40 వసూలు చేస్తున్నట్లు తెలిపారు. సిలిండర్ కావాలంటే వారి వద్ద రూ.1000 నుంచి రూ.1,200 వరకు తీసుకున్నారని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 18 వరకు ఒక్క సిలిండర్‌ను కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసినట్లు విచారణలో తేలింది. గ్యాస్ ఏజెన్సీపై నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపి, చర్యలు తీసుకుంటామని డీఎస్ఓ తెలిపారు.


ఉద్దేహాళ్‌లో భారత్ గ్యాస్ వినియోగదారులతో మాట్లాడుతున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

చికిత్స పొందుతూ జూనియర్ లైన్‌మెన్ మృతి


రామాంజనేయులు (ఫైల్)

బొమ్మనహాళ్: జూనియర్ లైన్‌మెన్ రామాంజనేయులు (39) విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడి బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఎస్ఐ నబీరసూల్ తెలిపిన మేరకు.. జూనియర్ లైన్‌మెన్ రా మాంజనేయులు ఆదివారం ఓ రైతు పొలంలో హెడ్ ఫీజు వేసేందుకు వెళ్లాడు. ఎల్‌సీ తీసుకొని పనులు చేస్తుండగా విద్యుత్ సరఫరా అయ్యింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతన్ని బళ్లారి ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య కోమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆరా తీశారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి:

జూనియర్ లైన్‌మెన్ రామాంజనేయులు మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.కే మల్లికార్జున, మండల అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఫొటో బసవరాజు, నాయకులు డాక్టర్ బసప్ప, దిలీప్, లేపాక్షి, మల్లెన్న, నాగరాజు, శివరాజ్ డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలన్నారు. మృతుడి భార్య కోమలకు ఉద్యోగం కల్పించాలన్నారు.


విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కురుబ సంఘం నాయకులు

పద్మశాలీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

ఉరవకొండ: స్థానిక భక్త మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలో టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన పద్మశాలీ విద్యార్థులకు పద్మశాలీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పురస్కారాలు అందించారు. అర్బన్ సీఐ మహానంది, వెంకట్ తాటికొండ, జైకిసాన్ ఫౌండేషన్ అధినేత నాగమల్లి ఓబుళేసు మాట్లాడారు. 2024–25లో పది, ఇంటర్, నీట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బంకమానస, చిదానందసాయి, హర్షిత, కార్తీక్, సుధీర్‌కుమార్‌కు నగదు, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఉద్యోగ సేవా సంఘం ప్రతినిధులు చంద్రశేఖర్, శివరుద్ర, వెంకటస్వామి, సురేష్, శ్రీవాణి, ఎర్రిస్వామి, మధు, వెంకటేశ్వర్లు హాజరయ్యారు.


కార్తీక్‌కు నగదు బహుమతి అందిస్తున్న దృశ్యం

సంక్షిప్త సమాచారం

ఆలయ నిర్మాణానికి టీటీడీ చర్యలు

రాయదుర్గంటౌన్: దళితవాడల్లో ఐదువేల ఆలయాలను నిర్మించేందుకు టీటీడీ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని వీహెచ్‌పీ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, మాదుగొండె మల్లికార్జున తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు.

యువకుల శ్రమదానం

విడపనకల్లు:గడేకల్లులోని ఆలయం వద్ద యువకులు మంగళవారం శ్రమదానం చేశారు. పురాతన ఆంజనేయ స్వామి ఆలయంలో చాలా ఏళ్ల నుంచి చెత్తాచెదారం, ముళ్ల పొదలు పెరిగాయి. యువకులు సొంత ఖర్చులతో తొలగించారు.

జూదాలకు దూరంగా ఉండాలి

రాయదుర్గంటౌన్: మట్కా, పేకాట, బెట్టింగ్ లాంటి జూదాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అర్బన్ సీఐ జయనాయక్ హెచ్చరించారు. మండలంలోని చదం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలకు లైంగిక దాడులు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తుల సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

కోటమారెమ్మ అమ్మవారి గ్రామోత్సవం

కూడేరు: స్థానిక పీర్ల మసీదు వద్ద ఉన్న కోట మారెమ్మ అమ్మవారి గ్రామోత్సవాన్ని మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి తొలుత క్షీరాభిషేకం చేశారు. గ్రామ వీధుల్లో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు.

కుందుర్పి: కెంచంపల్లిలో గ్రామదేవత మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారి విగ్రహం, బంగారు, వెండి వస్తువులను ఆలయంలో ప్రతిష్ఠించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాగప్ప, కమిటీ సభ్యులు తెలిపారు.

కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలను ఎదుర్కొందాం

కుందుర్పి: కూటమి నేతల దౌర్జన్యాలను తిప్పికొట్టేందుకే పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మండలపల్లి భీమప్ప, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి తదితరులు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు రామూర్తి, అతావుల్లా, జగన్, బొమ్మయ్య, వెంకటేష్, గంగాధర నాయకులు గార్మెంట్స్ గోపాల్ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయకులు వడ్డే అంజి, శీనప్ప, జయసింహ, ఓబుళపతి, పుజారి భీమప్ప, రేవన్న వార్డు సభ్యుడు చీర్ల మంజు మాజీ మండ్లీ చెరువు కమాటీ అధ్యక్షుడు లక్ష్మణమూర్తి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్, రైతు విభాగం అధ్యక్షుడు బండమీదపల్లి మంజు రాధాస్వామి, పాఠశాల కరస్పాండెంట్ రాజు, యువనేత శ్రీనివాసులు, బొమ్మలింగ తదితరులు పాల్గొన్నారు.


కుందుర్పిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యకర్తల రక్షణ కోసమే డిజిటల్ బుక్

బెళుగుప్ప: కూటమి పాలనలో ఇబ్బందులకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కోసమే వైఎస్సార్‌సీపీ అధినేత డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు శివలింగప్ప, పార్టీ మండల కన్వీనర్ చిన్న మచ్చన్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి క్యాంప్ కార్యాలయంలో పార్టీ మండల నాయకులు అనుబంధ విభాగాల సభ్యులు కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ఇబ్బందులు పడిన వారందరికీ అండగా ఉంటూ తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ ఏర్పాటు చేశారని, దీన్ని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు భరత్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు శీనానాయక్, నాయకులు వెంకటరెడ్డి, పురుషోత్తంరాజు, పాతన్న, సంతోష్‌రెడ్డి, కరుణాకర్, నరసింహారెడ్డి, గురుమూర్తిరెడ్డి, నరిగన్న, నరేంద్ర, తిప్పేస్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.


బెళుగుప్పలో డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


రాయదుర్గంలో రాజరాజేశ్వరీదేవి


కూడేరులోని కోట మారెమ్మ అమ్మవారు


కాలువపల్లిలో దుర్గాదేవి అలంకరణ


పెన్నహోబిలంలో ఉద్భవ మహాలక్ష్మి



కళ్యాణదుర్గంలో వాసవీమాత అలంకరణ


కణేకల్లులో మహాకాళి

దుర్గాదేవీ..పాహిమాం



రాయదుర్గంలో దుర్గాహోమం చేస్తున్న దృశ్యం , బెళుగుప్పమంజునాథస్వామి ఆలయంలో దుర్గాదేవి అలంకరణ


శాంతానంద ఆశ్రమంలో దుర్గాదేవి


బొమ్మనహాళ్‌లో గాజుల అలంకరణ



తాళ్లకెర,ఉరవకొండలో అమ్మవారు

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలో వెలసిన అమ్మవారి ఆలయాల్లో దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తొమ్మిదోరోజు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

కణేకల్లు: మండల కేంద్రంలోని దుర్గాదేవీ ఆలయంలో అమ్మవారు మంగళవారం మహాకాళీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

బొమ్మనహాళ్: గోవిందవాడలో గాజుల అలంకరణ, ఉద్దేహాళ్‌లోని జమ్మిచెట్లు, బొమ్మనహాళ్‌లో దుర్గమ్మగా అమ్మవారు దర్శనమిచ్చారు.

గుమ్మఘట్ట: మండలంలోని తాళ్లకెర వీరభద్రస్వామి ఆలయంలో రుద్రకాళి అమ్మవారు మంగళవారం దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

జగదీశ్వరి ఆలయంలో చండీహోమం

ఉరవకొండ: ఉరవకొండలో జగదీశ్వరి, ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయాల్లో అమ్మవారు మంగళవారం దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త గాజుల శ్యామలమ్మ ఆధ్వర్యంలో దుర్గాదేవి హోమం, దేవి చండీహోమం చేశారు. ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలోని మంజునాథస్వామి ఆలయంలో గౌరీదేవి, తగ్గుపర్తిలోని తగ్గుపర్తమ్మ, బూదిగుమ్మ పద్మావతిదేవి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

కూడేరు: మండల కేంద్రంలోని సుంకులమ్మదేవి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు మంగళవారం దర్శనమిచ్చారు.

బెళుగుప్ప: కాలువపల్లి పుట్టశిల పెద్దమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయం వద్ద రుద్రహోమం నిర్వహించారు.

ఉరవకొండ రూరల్ : పెన్నహోబిలంలో ఉద్భవ మహాలక్ష్మి అమ్మవారు ధైర్యలక్ష్మి రూపంలో, వెలిగొండలో భగళాముఖి దేవి దుర్గాదేవిగా దర్శనమిచ్చారు.

బెళుగుప్ప: ప్రసిద్ధ బూదిగుమ్మ ఆలయంలో బుధవారం పద్మావతి వేంకటరమణస్వామి రథోత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 4 గంటలకు శ్రీవారి రథోత్సవం నిర్వహించనున్నా రు.

వజ్రకరూరు: మండల వ్యాప్తంగా దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. కమలపాడు శాంతనందస్వామి ఆశ్రమంలోని ఈశ్వరమ్మ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు.

కళ్యాణదుర్గం: దేవీ నవరాత్రుల్లో భాగంగా వాసవీమాత భక్తులకు మంగళవారం దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చింది. ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని సూగేపల్లిలో మారెమ్మ ఆలయంలో దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

పండుగ పూట రెట్టింపైన పూల ధరలు


రాయదుర్గంలో డివైడర్లపై అమ్మకానికి సిద్ధంగా ఉంచిన పూలు

రాయదుర్గం: దసరా పండుగ సందర్భంగా పూల ధరలు రెట్టింపయ్యాయి. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిదిరోజుల పాటు ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఆయుధపూజ చేశారు. దీంతో రెండు రోజులకు ముందే పూలు కొనుగోలు చేసేందుకు జనం ఎగబడ్డారు. ప్రకృతి వైపరీత్యాలతో పూల సాగు తగ్గిపోయింది. దీంతో కర్ణాటక నుంచి వ్యాపారులు, ప్రజలు తెచ్చుకోవాల్సి వచ్చింది. రాయదుర్గంలో సోమవారం బారు చామంతి రూ.110, మల్లె పూలు రూ.220, చిన్న రోజ్‌లు పావు రూ.30, పూల హారాలు రూ.110 నుంచి రూ.1,000 వరకు విక్రయించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని చిత్రదుర్గం పూల మార్కెట్‌కు ప్రత్యేకత ఉంది. రెండు రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాల ప్రజలు దసరా, దీపావళి పండుగలు వస్తే చాలు.. వాహనాలు తీసుకుని పూల కోసం చిత్రదుర్గం వెళ్తుంటారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని చాలా గ్రామాల ప్రజలు అక్కడి నుంచి పూలు తెచ్చుకున్నారు.

కాంగ్రెస్ నాయకుల సంతకాల సేకరణ

కళ్యాణదుర్గం: పట్టణంలోని స్థానిక టీ సర్కిల్‌లో ఓట్ చోర్...గద్దె చోడ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం సంతకాల సేకరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంభూల్ రెడ్డి మాట్లాడారు. నాయకులు మాల ఎర్రిస్వామి, కృష్ణమూర్తి, గోవిందప్ప, మర్రిస్వామి, ఈశ్వర్ ప్రసాద్, కరెంటు గోవిందప్ప పాల్గొన్నారు.